నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
సోమవారం 15, ఏప్రిల్ 2024 పేజీలు: 04



# అంబరాన్నంటిన అంబేడ్కర్ జయంతి..

## నీలిమయమైన ప్రధాన చౌరస్తాలు, బస్తీలు

## జోహార్ అంబేడ్కర్ నినాదాలతో హోరెత్తిన కాలనీలు

## పలుచోట్ల అన్నధానం

ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్ ఓల్డ్ బోయిన్ పల్లి:

ఏ బస్తి చూసిన, ఏ గల్లి చూసినా, ఏ ప్రధాన చౌరస్తా చూసినా నీలి మాయమైన ప్రధాన కూడలిలు. కంటోన్మెంట్ నియోజకవర్గం, ఓల్డ్ బోయిన్ డివిజన్‌లో, భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. న్యూ బోయిన్ పల్లిలో కార్మిక నాయకుడు అశోక్, ముప్పిడి మధుకర్ ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, కంటోన్మెంట్ కాంగ్రెస్ మిగతా 2లో..



# పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చూపిద్దాం..



- అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- ఉప్పునుంతలలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం
- హాజరైన పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ ఏప్రిల్ 14:

మరికొన్ని రోజుల్లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చూపిద్దామని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పార్టీ నేతలకు, కార్య మిగతా 2లో..

# అనుమతుల్లేకుండా యథేచ్ఛగా నల్లమట్టి తరలింపు

- ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి..
- పట్టించుకోని అధికారులు..

మాడుగులపల్లి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 14:

మాడుగులపల్లి మండల పరిధిలోని చెరువుపల్లిలో చెరువులో నల్లమట్టి అక్రమ దందా జోరుగా జరుగుతుంది. పొద్దంతా, రాత్రంతా ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా మట్టిని తరలించుకుపోతున్నా సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు. అధికార పార్టీకి చెందిన నాయకులతో పాటు ఇతర నాయకులు సైతం మట్టి దందాకు పాల్పడుతున్నారు. మిగతా 2లో..






# జోగులాంబలో బీజేపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ పర్యటన

- యువ నాయకుడుతో ముందుకు సాగుతున్న యువతరం
- జోగులాంబ జిల్లాలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం కొనసాగింపు
- ఐదవ శక్తిపీఠం జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న భరత్
- ఉండవల్లిలో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం
- అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బిజెపి అభ్యర్థి భరత్

5






# అంబరాన్నంటిన అంబేద్కర్ జయంతి



(మొదటిపేజీ తరువాయి..)

ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నివేదిత, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపన ప్రతాప్, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి బొల్లు కిషన్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ గజ్జల నాగేష్, వికాస్ మంచు సంకి రవీందర్, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, అంబేద్కర్ కూరల మార్కెట్ దగ్గర ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ, సర్వే సత్యనారాయణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆరేపల్లి




పరశురామ్, అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఓల్డ్ బోయిన్ పల్లిలో అంబేద్కర్ ఆశయ సాధన వేదిక ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ రావు, కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి ఇన్చార్జి బండి రమేష్, టిపిసిసి కార్యదర్శి దండుగుల



యాదగిరి, బిజెపి పార్టీ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, మాధవరం కాంతారావు, కమిటీ సభ్యులు గడ్డం నర్సింగ్ రావు, బుర్రి యాదగిరి లు తదితరులు హాజరై అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ... భారత రాజ్యాంగం రాయడానికి అంబేద్కర్ ఎంతో కృషి చేశారని, సమాన అవకా శాలు కల్పించాలని, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేసిన గొప్ప మహానుభావుడు అంబేద్కర్ అని ఆయన సేవలు కొనియాడారు. కార్యక్రమంలో ప్రేమ్ కుమార్ ముదిరాజ్, బిజెపి శంకర్, బిఆర్ఎస్ యువ నాయకుడు టింక్ గౌడ్, హరికృష్ణ, రామారావు, వర్ధరాణి, భారతి, మారుతి గౌడ్, కుల సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు తదితరులు సంఖ్యలో పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చూపిద్దాం..




(మొదటిపేజీ తరువాయి..)

కర్తలకు, ప్రజలకు పిలుపునిచ్చారు. అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండల కేంద్రంలో నిర్వహించిన నాగర్ పార్లమెంట్ ఉప్పునుంతల మండల ఎన్నికల సన్నాహక సమావేశానికి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి కలిసి హాజరైనారు. అనంతరం ఈ సభను ఉద్దేశించి అభ్యర్థి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.....అచ్చంపేట నియోజకవర్గంలో మార్పు అన్నారు, కానీ అక్రమ ఇసుక దందా, అక్రమ మైనింగ్ మార్పు కోసం ఈ ప్రాంత ప్రజలు కోరుకోలేదన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల పైన కేసులు పెట్టి బెదిరించడం వంటి మార్పు ఈ ప్రాంత ప్రజలు కోరుకోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలన వందరోజులు అయిపోయిన నేటికీ హామీలను నెరవేర్చలేదని విమర్శించాడు. నాగర్ కర్నూల్ పార్లమెంటు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలంగాణలోనీ గురుకుల విద్యార్థులకు మంచి విద్యను అందించారనీ మాజీ ఎమ్మెల్యే గుర్తు చేశారు. ప్రజల బాధ తెలిసిన నాయకుడిగా మన ముందుకు వస్తున్నారనీ బాలరాజ్ అన్నారు. కాబట్టి పార్లమెంట్ ఎన్నికల్లో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజార్టీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు సోషల్ మీడియా సమన్వయకర్త అభిలాష్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవీంద్రావు, సింగిల్ విండో చైర్మన్ సత్తు భూపాల్ రావు, నాయకులు కట్టా గోపాల్ రెడ్డి, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అభిమానులు పాల్గొన్నారు.



# అనుమతులు లేకుండా యథేచ్ఛగా నల్లమట్టి తరలింపు

(మొదటిపేజీ తరువాయి..)



ఎక్కడికక్కడే రెవెన్యూ, భూగర్భ శాఖాధికారులకు మామూళ్లు ముట్టజెబుతూ దందాను కొనసాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. జె.సి.బి 5 ట్రాక్టర్లు సాయంతో లక్షల రూపాయల విలువచేసే మట్టిని రవాణా చేసి సొమ్ము చేసుకుంటు న్నారు. ప్రభుత్వ స్థలాల్లో గానీ ప్రైవేట్ భూముల నుంచి మట్టిని తరలించాలంటే తప్పనిసరిగా గనులు, భూగర్భ శాఖ, రెవెన్యూ శాఖల నుంచి అనుమతులు పొందాలి. ఒక క్యూబిక్ మీటర్ మట్టికి 42 రూపాయల చొప్పున సీనరేజీ పన్ను చెల్లించాలి. కానీ ఎలాంటి అనుమతులు లేకుండానే మట్టిని తరలించుకుపోతున్నా రు. పగలు రాత్రి తేడా తెలియకుండా ఈ దందా ఎక్కువగా జరుగుతున్నది. జె.సి.బి లతో మట్టిని తోడి టిపర్లతో ట్రిప్పుకు 5000 రూపాయల నుండి 7000 రూపాయల మధ్య విక్రయించుకుంటు న్నారు. గత రెండు నెలల నుండి వేల క్యూబిక్ మీటర్ల మట్టిని అక్రమంగా తరలించుకుపోవడం గమనార్హం. ఈ అక్రమ దందా యథేచ్ఛగా సాగుతున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. అధికారులకు ఫిర్యాదులు అందుతున్నా సంబంధిత అధికారులు పెద్దగా స్పందించడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ మట్టి దందాను నిలువరించాలని ప్రజలు కోరుతున్నారు.



# అంబేద్కర్ ఆశయ సాధనలో నడవడమే మనమిచ్చే ఘనమైన నివాళి - కలెక్టర్ ఉదయ్ కుమార్





**నాగర్ కర్నూల్ ప్రతినిధి జయశంకర్ నేటి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 14 :** భారత రత్న, రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలోను, పాటించడంలోను కృషి జరిపినప్పుడే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అన్నారు. ఆదివారం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతిని నిర్వహించారు. నాగర్ కర్నూల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల ఎస్సీ కార్పొరేషన్ అధికారి రామ్ లాల్ తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ...

ప్రపంచంలోని అన్నిదేశాల రాజ్యాంగాలను పరిశీలించి భారతదేశ ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని దేశరాజ్యాంగాన్ని రచించడంతో మనందరికీ ప్రజాస్వామ్యం లభించిందన్నారు. అంటరానితనం, అసమానతలను రూపుమాపేందుకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సౌభాతృత్వాన్ని సమానంగా అనుభవించే విధంగా రిజర్వేషన్లు ప్రవేశపెట్టిన మహానుభావుడని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పూనుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం : బిఎస్పీ



**నేటి ఫోకస్ జయశంకర్ నాగర్ కర్నూల్ ప్రతినిధి ఏప్రిల్ 14 :** ఆదివారం బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బాబాసాహెబ్ డా.అంబేద్కర్ గారి విగ్రహానికి 133వ జయంతి సందర్భంగా, పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. ఇ కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోనాసి రాంచందర్, అసెంబ్లీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్ లు మాట్లాడుతూ భారత దేశానికి డా. అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివి అనీ కొనియాడారు. దేశ పౌరులకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ఉండాలని జీవితాంతం పోరాడిన మహనీయులు డా.అంబేద్కర్ గారు అనీ తెలిపారు. భిన్నత్వంలో ఏకత్వం ఉన్న, 70ఏళ్లుగా దేశం సుభిక్షంగా ఉండాటానికి డా.అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే కారణం అని అన్నారు. అలాంటి రాజ్యాంగాన్ని బీజేపీ, బిఆర్ఎస్ లాంటి పార్టీలు మార్చాలని చూడడం హేయనీయం విమర్శించారు. బీజేపీ పార్టీ ఎంపీ అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారంలో 400 సీట్లు ఇస్తే, రాజ్యాంగాన్ని మారుస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారని దుయ్యబట్టారు. రాజ్యాంగం ఇ దేశ ప్రజల ఆస్తి అని స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తే బిఎస్పీ పార్టీ దేశ వ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు నిర్మిస్తుందని చెప్పారు. భారత రాజ్యాంగమే బిఎస్పీ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో అన్నారు. అందుకే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఎస్పీ పార్టీ ఎంపీ అభ్యర్థిని గెలిపించి, రాజ్యాంగ రక్షణ పోరాటంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇ కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ అవధాని సృజన, అసెంబ్లీ ఇంచార్జ్ మోహన్ రెడ్డి, అసెంబ్లీ కమిటీ ప్రధాన కార్యదర్శి కళ్యాణ్, %జుజ% మెంబర్ రాముడు, మండలాల అధ్యక్షులు వెంకటేష్, బాలనాగులు, కమిటీల నాయకులు రాములు, భాస్కర్, మోగులాల్, అంజీ, మధు, రమేష్, సురేష్ లు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### జై భీమ్ నినాదాలతో మార్మోగిన వాడవాడలు వీధులు



**నేటి ఫోకస్ న్యూస్ వేములపల్లి ఏప్రిల్ 14 :** వేములపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుకున్నారు. వేములపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కమిటీ అధ్యక్షుడు పుట్టల అనిల్ అధ్యక్షతన అద్దంకి -నార్కెట్ పల్లి హైవే పై భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి సూర్యాపేట-భీమారం అడ్డ రోడ్డుపై చలివేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మరియు పాల్గొన్నటువంటి నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మించిన నాటి నుండి ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారని, అతను అనుభవించిన అవమానాల ద్వారానే తనకు జరిగిన స్థితి తన జాతికి జరగకూడదని పట్టుదలతో ఉన్నత చదువులు చదివి భారతదేశానికి ఎంతో పవిత్రమైనటువంటి రాజ్యాంగాన్ని అందించారని,అటువంటి రాజ్యాంగం ద్వారానే మనం ఈరోజు దేశంలో ఇంత స్వేచ్ఛగా కులమత బేధాలు లేకుండా జీవిస్తున్నామని,అతని జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అతని జీవితాన్ని ఆధారం చేసుకొని ప్రతి ఒక్కరు ఉన్నత చదువులు చదివి ఎన్నో శిఖరాలు అధిగ్రామించాలని వారి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్,ఎంపీపీ పుట్టల సునీత, తమ్మడబోయిన అర్జున్,మాలి కాంత రెడ్డి, చిరుమర్రి కృష్ణయ్య, జడ రాములు యాదవ్, జిల్లా యాదగిరి, పుట్టల శ్రీనివాస్, పుట్టల కృపయ్య, పుట్టల పెద వెంకన్న, మాతంగి సుధీర్, దైద ప్రేమ్ కుమార్, పుట్టల సందీప్ మాదిగ,పగడాల రవి మరియు కార్యవర్గ సభ్యులు,మాజీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు, కుల పెద్దలు మరియు కాలనీవాసులు భారీ ఎత్తున పాల్గొన్నారు



# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన నాచారం మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు తిప్పరి రాజబాబు



**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:** తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డిని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసు పటేల్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం మున్నూరు కాపు సంఘం నాయకులు మున్నూరు కాపుల అభివృద్ధికై మున్నూరు కాపు కార్పొరేషన్ ప్రకటించినందుకు సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి ఆత్మీయ సత్కారం చేసి కృతజ్ఞత పూర్వక ధన్యవాదములు తెలియజేయడం జరిగినదని నాచారం మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు తిప్పరి రాజబాబు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు

# భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:** ఉప్పల్ క్రాస్ రోడ్ చిల్కానగర్ బీరప్ప గడ్డ మరియు చిలుక నగర్ చౌరస్తా హబ్సిగూడ చౌరస్తా నాచారం జాన్సన్ గ్రామర్ స్కూల్ మరియు నాచారం విలేజ్ ఎర్రగుంట మల్లాపూర్ దుర్గా నగర్ ఈసీఎల్ ఎక్స్ రోడ్ కాప్రా సాయిరాం నగర్ కాలనీ మరియు సాయిబాబా నగర్ పలు ఏరియాలలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపశిల్పి విద్యావేత్త మొట్టమొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రి దళిత బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడిన మహానేత అణగారిన వర్గాల ఆశాజ్యోతి ప్రపంచమే గర్వించదగ్గ వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో చిలక నగర్ కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బడుగు బలహీనవర్గాల ప్రదాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

**ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల ప్రదాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి అన్నారు. ఆదివారం అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ చౌక్ లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఉన్నత విద్య అభ్యసించి గొప్ప మేధావి కావడంవల్ల భారత రాజ్యాంగాన్ని రచించాడని గుర్తు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ పీసీసీ డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్ నందిమల్ల యాదయ్య కమర్మియా రోహిత్ సిర్ఫాన్ జానకిరాములు జయమ్మ పెంటన్న నారాయణ ఈ కృష్ణ రాగి వేణు చీర్ల జనార్ధన్ జింకల కృష్ణయ్య పరుశురామ్ ఎంబి బాబా తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ చౌక్ లో గల ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ రమేష్ గౌడ్, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ , మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యానికి కనీస మద్దతు ధర కల్పిస్తాం

**ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** రైతులు పండించిన వారి ధాన్యానికి కనీసం మద్దతు ధర కల్పిస్తామని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి అన్నారు. ఆదివారం వ్యవసాయ మార్కెట్ యార్డును పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతులు కల్లాలలో దాన్యాన్ని ఆరబెట్టి మార్కెట్ కు తీసుకురావాలని సూచించారు. మిల్లర్లు, ట్రేడర్లు ధాన్యానికి ధర తగ్గించి కొనుగోలు చేస్తే మార్కెట్ సిబ్బందితోపాటు మిల్లర్లు ట్రేడర్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ ఫిషరీస్ జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య గోపాల్పేట మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి చిట్యాల సురేష్ గౌడ్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దివాకర్ యాదవ్ కోటన్న భాస్కర్ పాండురావు యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రాగి అక్షయ్ కుమార్ ప్రధాన కార్యదర్శి నరసింహా ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షులు చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# వచ్చే ఏప్రిల్ మాసం కల్లా అంబేద్కర్ జగ్జీవన్ రామ్ ల విగ్రహాలను ఏర్పాటు చేయాలి: రాకేష్ మాదిగ





**అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా అన్నదానం**

**వచ్చే జయంతి వేడుకలను మహనీయుల స్టార్ట్ ముందు నిర్వహిస్తాం: నివేదిత**

**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:** వచ్చే ఏప్రిల్ మాసం కల్లా కంటోన్మెంట్ నియోజకవర్గం 3వ వార్డు సిఖ్ విలేజ్ చౌరస్తాలో, అంబేద్కర్ జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని, కంటోన్మెంట్ యూత్ వింగ్ నేత రాకేష్ మాదిగ కోరారు. రాకేష్ మాదిగ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా వేడుకలను ఘనంగా చేపట్టారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్న, ఎంపీ అభ్యర్థి సతీమణి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాకేష్ మాదిగ మాట్లాడుతూ... కంటోన్మెంట్ నియోజకవర్గంలో పలుచోట్ల అంబేద్కర్ జగ్జీవన్ రామ్ ల విగ్రహాలు ఉన్నాయని, ఎప్పుడు రద్దీగా ఉండే సిఖ్ విలేజిలో మహనీయులు విగ్రహాలు లేకపోవడం బాధాకరమని అన్నారు. వచ్చే ఏప్రిల్ మాసం కల్లా విగ్రహాలను ఏర్పాటు చేయాలని వారు నేతలను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత మాట్లాడుతూ... భారతదేశానికి అంబేద్కర్, జగ్జీవన్ రామ్ ల సేవలు ఎంతో ఉన్నాయని, తను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ఇక్కడ మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేస్తానని స్థానిక అంబేద్కర్ నగర్ వాసులకు హామీ ఇచ్చారు. అనంతరం అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత తో పాటు, మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి సతీమణి, బోర్డు మాజీ సభ్యులు అనిత ప్రభాకర్ తో కలిసి, రాకేష్ మాదిగ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టిఎన్ శ్రీనివాస్, సాయి కిరణ్, అంబేద్కర్ నగర్ బస్తి వాసులు మల్లేష్, దుర్గయ్య, నర్సింగ్, కిషోర్, రాము, వంశీ, శివ, శేఖర్, రమేష్, అశోక్, శ్రీను, బన్నీ, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# శుభకార్యంలో అధికార, ప్రతిపక్ష నాయకుల కలయిక

**ఆశ్చర్యానికి గురైన కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు**




**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** మొన్నటి వరకు ఉప్పు నిప్పుగా ఉన్న అధికార, ప్రతిపక్ష నాయకులు ఒకే వేదికపై ప్రత్యక్షమై అందరినీ ఆశ్చర్యానికి గురి చేశారు. వనపర్తి పట్టణానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మెకానిక్ శ్రీను మనవళ్ల పుట్టినరోజు వేడుకలను ఆదివారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, అధికార పక్షానికి చెందిన ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి లను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇరువురు నాయకులు ఒకే సమయానికి జన్మదిన వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారిద్దరూ చిన్నారులను ఆశీర్వదిస్తున్నట్లు ఫోటోలు దిగి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశారు. ఎన్నికల ముందు ఒకరినొకరు రాజకీయంగా విభేదించుకొని మాటల తూటాలకు దిగారు. ప్రస్తుతం ఆనాటి సందర్భాలను పక్కనపెట్టి చిన్నారులకు అటు ఇటు నిలబడి ఫోటోలు దిగడంతో రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరని తేలిపోయింది.

# జోగులాంబలో బీజేపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ పర్యటన







**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్న్యూస్)-చారకొండ వెంకటేష్ ఏప్రిల్ 14:**

భారతీయ జనతా పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ ఆదివారం జోగులాంబ జిల్లాలో విస్తృతంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొని పర్యటించారు. అడుగడుగునా బిజెపి పార్టీ నేతలు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు తండోపతండాలుగా హాజరై యువ నాయకుడు గెలుపు కోసం ముందు బాటలో నడుస్తున్నారు. ఉదయం ఐదో శక్తిపీఠంగా పిలవబడుతున్న జోగులాంబ అమ్మవారిని దర్శించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు భరత్ ప్రసాద్ కు ఘన స్వాగతం వారికి వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. తధానంతరం అక్కడినుండి పలు గ్రామాలలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాల సందర్భంగా పాల్గొని మహానుభావుని గ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. తధానంతరం అలంపూర్ నియోజకవర్గ ఉండవల్లి మండలం కేంద్రంలోని నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ పాల్గొని కార్యకర్తలను ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. దేశంలో అల్లరి మూకలు, బయటి దేశాల ఉగ్రవాదులు మన దేశంపై అరాచకాలు సృష్టించే వారిని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ శాంతి భద్రతల కోసం ప్రజలు సుభిక్షంగా ఉండేందుకు ప్రశాంత వాతావరణ తీసుకొచ్చిన ఘనత నరేంద్ర మోడీ ప్రధాని గుర్తు చేశారు. నన్ను పార్లమెంటు ఎన్నికల్లో గెలిపిస్తే నేరుగా ప్రధానమంత్రి తో మాట్లాడి నాగర్ కర్నూలు పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా ప్రజలకు భరోసా కల్పించాడు. కరుణ సమయంలో దేశ ప్రజలకు ఉచితంగా ప్రతి ఒక్కరికి ఆరు కిలోల బియ్యం ఇచ్చిన ఘనత బిజెపి ప్రభుత్వంది అన్నారు. శాంతినగర్ నుంచి రాజోలు మీదుగా రాయచూరు వరకు జాతీయ రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. రాజోలు మండల పరిధిలో నిర్మితమవుతున్న బ్రిడ్జి ఎత్తు పెంచాలని ఎంపీ రాములు దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలందరూ దీవించి బిజెపి పార్టీని గెలిపించి తీరాలని ఓటర్ మహాశయులను కోరారు. దేశంలో పార్లమెంటు స్థానాల్లో అభ్యర్థులను గెలిపించుకుంటే అభివృద్ధి దిశగా ముందుకు వెళుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రాములు, జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, ఆయా మండలాల గ్రామాల బిజెపి పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జోరుగ ఇసుక దందా

- ఆన్లైన్‌తో మాకేం పని అంటున్న ఇసుకాసురులు
- అటువైపు చూడని అధికారులు, పోలీస్ యంత్రంగం

**నేటి ఫోకస్ న్యూస్ వేములపల్లి ఏప్రిల్ 14:**

వేములపల్లి మండలం రావులపెంట గ్రామ పరిధిలోని మూసి వాగునుండి జోరుగా అక్రమ ఇసుక రవాణా నిర్వహిస్తున్న దళారులు, ఇంత జరుగుతున్న అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిని చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న ప్రభుత్వ అధికారులు, పోలీస్ యంత్రాంగం.ఆదివారం కూడా ఇసుక దందా నిర్వహిస్తున్న వారిని ఆదివారం ప్రభుత్వం ఆన్లైన్ ఉండదు కదా మీరు ఎలా ఇసుక రవాణా విచ్చలవిడిగా నిర్వహిస్తారు అని వివరణ కోరగా కొంతమంది అధికార నాయకుల పేర్లు చెప్పి నిర్లక్ష్యంగా వెళ్లి పోతున్నారు.

**అటు వైపు చూడని అధికారులు..**

ప్రభుత్వం వారు నిర్వహిస్తున్న ఆన్లైన్ ను పట్టించుకోకుండా కొంతమంది ప్రభుత్వ ఆదాయానికి గండికోడుతున్న అధికారులు ఏ మాత్రం అటు వైపు చూడక పోవడం గమనార్హం. అతిగా ఇసుక తొడకముతో అడుగంటుతున్న భూగర్భ జలాలు.. అసలే వేసవి కాలం అంతో ఇంతో నీటి చెమ్మ ఉన్నటువంటి భూగర్భలు ఇసుక మితి మీరి తొడకంతో నీటి కటకట ఏర్పడుతుందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా ఉన్నతధికారులు దీనిపై కఠినంగా వ్యవహరించాలని కోరుతున్న ప్రజలు.. వేసవి కాలం వరకు అయినా ఉన్నతధికారులు ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని భూగర్భ జలాలు కాపాడాలని కోరుతున్నారు.



# కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**నాగర్కర్నూల్ ప్రతినిధి జయశంకర్ నేటి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 14:**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో 133వ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న మాట్లాడుతూ వెలివాడల బతుకులను చూసి పట్టుదలతో చదువును కొనసాగిచ్చి భారతదేశానికి రాజ్యాంగం రాసిన గొప్ప మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పర్వతాలు అశోక్ వదిన రామయ్య రామస్వామి క్రాంతి మధు తదితరులు పాల్గొన్నారు.





# బానిస సంకెళ్లను తెంచిన మహానుభావుడు

- అన్ని వర్గాల ప్రజలకు రాజకీయంగా సామాజికంగా రిజర్వేషన్లు కల్పించిన గొప్ప నాయకుడు అంబేద్కర్
- కాంగ్రెస్ నాచారం 6వ డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:**

అంబేద్కర్ 133 జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాచారం ఆరవ డివిజన్ అధ్యక్షుడు బండారం శ్రీకాంత్ గౌడ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని నిర్మాణం చేసి భారతదేశంలో అన్ని వర్గాల ప్రజలకు రాజకీయంగా సామాజికంగా రిజర్వేషన్లు కల్పించిన గొప్ప నాయకుడు అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితకాలమంతా పనిచేసిన గొప్ప మానవతావాది సంఘసంస్కర్త అంబేద్కర్ అని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ,జయంతి వేడుకలను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు లక్కాకుల సతీష్ కుమార్ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా అంబేద్కర్ జయంతి

- జయంతి సందర్భంగా భారీ బైక్ ర్యాలీ
- అంబేద్కర్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి: మధుసూదన్ రావు

**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్ ఓల్డ్ బోయిన్ పల్లి:**

సమాజంలో ప్రతి వర్గానికి ప్రతి మతానికి సమాన అవకాశాలు కల్పించిన, గొప్ప ప్రపంచ మేధావి భారతరత్న, రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ అని, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్ రావు అన్నారు. ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ హాస్మంత్ పెట్ లోని మాల బస్తీలోని నూతన భీమ్ రావు నూతన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి మధుసూదన్ హాజరై అంబేద్కర్ కు పూలమాలలు వేసి, ఘనంగా నివాళు లర్పించారు. డివిజన్ లోని వివిధ బస్తీ కాలనీల గుండా, బైక్ ర్యాలీ చేస్తూ, హాస్మంత్ పెట్ లోని అంబేద్కర్ విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలోని కమిటీ సభ్యులు నిరంజన్, మల్లేష్, ముకుందరావు, హరిప్రసాద్, రవీందర్, సంతోష్, బస్తి పెద్దలు, కమిటీ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

## అంబేద్కర్ ఆశయాలకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**కుక్కడం (నేటి ఫోకస్ న్యూస్) ఏప్రిల్14:**



మాడుగుల పల్లి మండలం కుక్కడం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, వారితో పాటు నల్లగొండ జిల్లా కాంగ్రెస్ డి.సి.సి శంకర్ నాయక్, జిల్లా నాయకులు స్కైలాబ్ నాయక్, మిర్యాలగూడ పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తంబడబోయిన అర్జున్, మాడుగుల పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మునగాల రామచంద్రారెడ్డి, మరియు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి నిర్వహించిన గిరిజన సేవా సంఘం

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ ఏప్రిల్ 14:**

అచ్చంపేట నియోజకవర్గంలో గిరిజన సేవా సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న,బడుగు బలహీన వర్గాల అవినీతికి అలుపెరగని కృషి చేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని గిరిజన భవనంలో గిరిజన సేవా సంఘం ఆధ్వర్యంలో పూలమాలవేసి జయంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన సేవా సంఘం అధ్యక్షులు లచ్చు నాయక్, ప్రధాన కార్య దర్శి దగ్గు నాయక్, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు సభా వట్ బిచ్య నాయక్, కొర్ర హతిరం నాయక్, నాగ నాయక్, రాములు నాయక్, హన్మంతు నాయక్, శ్రీను నాయక్ భరత్ నాయక్ పాల్గొన్నారు.









# సంబండ వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జయంతి వేడుకలు అంబరాన్ని అంటే సంబరాలు
- ప్రధాన పట్టణాలలో భారీ ర్యాలీలు, అంబేద్కర్ పాటలతో చిందులేసిన మహిళలు
- ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాతను స్మరించుకుంటూ పండగ వాతావరణం
- ప్రధాన పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు
- డీజేలు, అంబేద్కర్ పాటలతో కోలాటలతో చిందేసిన మహిళలు



**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్న్యూస్)-చారకొండ వెంకటేష్, ఏప్రిల్ 14:**

భారత రాజ్యాంగ నిర్మాత, సంబండ వర్గాల ఆశాజ్యోతి, ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అంబరాన్ని అంటే సంబర%శీ%గా ఘనంగా జరుపుకున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల, నారాయణపేట, అలంపూర్, మహబూబ్నగర్ జిల్లాలతో పాటు ప్రధాన పట్టణాలు, గ్రామాలలో మహానుభావుడైన అంబేద్కర్ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించుకోవడం జరిగింది. జయంతి ఉత్సవాల సందర్భంగా సంబాండ వర్గాల ఆశాజ్యోతి బిఆర్ అంబేద్కర్ కు ముందుగా ప్రధాన పట్టణాల్లో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కొన్నిచోట్ల చిత్రపటానికి పూలమాలలు వేసి అంబేద్కర్ను స్మరించుకున్నారు. అక్కడక్కడ జయంతి సందర్భంగా సభలు సమావేశాలు నిర్వహించుకుని ఆయన ఆశల సాధన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలన్నారు. అంబేద్కర్ ప్రపంచంలోనే గొప్ప మేధాశక్తి కళ మేధావి అని పలువురు కొనియాడారు. నాడు ఆయన రాసిన రాజ్యాంగం ఫలాల వల్ల మనం ఎంతో ఉన్నత స్థాయికి వెళ్తున్నామని పలువురు కొనియాడారు. ముందు చూపుతో మన తలరాతలు మార్చే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి, వర్ధంతి ఇకముందు కన్నుల పండుగగా నిర్వహించుకోవాలని పలువురు మేధావులు పిలుపునిచ్చారు. మరికొన్ని చోట్ల అంబెద్కర్ చిత్రపటాన్ని వాహనాల ద్వారా భారీ ఎత్తున ఊరేగిస్తూ మహిళలు అంబేద్కర్ పాటలతో కోలా టాలు వేస్తూ, చిందులు వేశారు. ఆదివారం ప్రధాన పట్టణాలలో అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా పండుగ వాతావరణం నెలకొంది. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదర మండల కేంద్రం నుండి అచ్చంపేట పట్టణానికి వందలాది వాహనాల ద్వారా బైక్ ర్యాలీ నిర్వహించారు. నీలిరంగు జెండాలతో అచ్చంపేట నియోజకవర్గం దర్శనమిచ్చింది. మాచారం గ్రామానికి చెందిన అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత జలంధర్ రెడ్డి అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా దాదాపు 500 మందికి అంబేద్కర్ ఫోటో తో టీషర్ట్స్ లను యువకులు అందజేశారు. ఎక్కడ చూసినా అంబేద్కర్ నినాదంతో జై భీమ్, జై భీమ్ అంటూ ముందుకు వెళ్ళింది. అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని పలువురు మేధావి వర్గం పిలుపునిచ్చింది.









## రాజ్యాంగ నిర్మాతకు

# ఘన నివాళులు

**కుక్కడం (నేటి ఫోకస్ న్యూస్) ఏప్రిల్ 14:**

మాడుగుల పల్లి మండలం కుక్కడం గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో 133వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉరిబిండి వెంకన్న మాట్లాడుతూ 1927లో మహాద్□లో దళిత జాతుల మహాసభ జరిగింది. మహారాష్ట్ర, గుజరాత్□ల నుండి కొన్ని వేలమంది వచ్చారు. మహాద్ చెరువులోని నీటిని త్రాగుటకు వీలు లేకపోయినా, అంటరానివారికి ఆ చెరువులో ప్రవేశం లేకుండినది. అంబేద్కర్ నాయకత్వంలో వేలాదిమంది చెరువు నీరు స్వీకరించారు. ఈ సంఘటన మహారాష్ట్రంలో సంచలనం కలిగించింది. 1927లో అంబేద్కర్ 'బహిష్కృత భారతి' అనే మరాఠి పక్ష పత్రిక ప్రారంభించాడు. ఆ పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ అంబేద్కర్ ఇలా అన్నాడు తిలక్ గనుక అంటరానివాడుగా పుట్టివుంటే 'స్వరాజ్యం నా జన్మ హక్కు'అని ఉండడు. 'అస్పృశ్యతా నివారణే నా ధ్యేయం, నా జన్మ హక్కు' అని ప్రకటించి ఉండేవాడని వ్రాశాడు. అంటే ఆనాడు అంబేద్కర్ కులతత్వ వాదులు పెట్టిన బాధలను ఎంతగా అనుభవించాడో తెలుస్తుంది. 1927లో ఛత్రపతి శివాజీ త్రిశతి జయంతి ఉత్సవాలు మహారాష్ట్ర అంతటా గొప్పగా జరిగాయి. అంబేద్కర్‌ను సాదరంగా ఆహ్వానించాడు కొలాబాలోని ఉత్సవ సంఘాధ్యక్షుడైన బ్రాహ్మణుడైన బాలాయ శాస్త్రి. ఆ ఉత్సవాలలో ప్రసంగిస్తూ అంబేద్కర్ పీష్వాల సామ్రాజ్య పతనానికి ముఖ్యకారణం అస్పృశ్యతను పాటించడమే అన్నాడు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షులు నకిరేకంటి వెంకన్న, రాబర్ట్, వేణు, గుడుగుంట్ల శ్రావణ్ కుమార్, బొంగర్ల సుధాకర్, గ్రామ పెద్దలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక, ఆర్థిక, రాజకీయ స్వేచ్ఛలను ప్రసాదించిన

# రాజ్యంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్

**మాడుగులపల్లి నేటి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 14:**

మాడుగులపల్లి మండలం తోపుచర్ల మరియు కుక్కడం గ్రామంలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ డి.సి.సి అధ్యక్షులు శంకర్ నాయక్, నల్లగొండ జిల్లా పార్టీ అధ్యక్షులు స్కైలాబ్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు మాట్లాడుతూ.. 1990లో భారత ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం భారత రత్నను ఇతనికి మరణాంతరం ప్రకటించింది. భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడు. ఇతను చేసిన విశేష కృషికి ఇతని పుట్టినరోజును "అంబేద్కర్ జయంతి"గా జరుపుకుంటారు అని కొనియాడారు. నల్లగొండ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఆశలతో ఆశయాలతో ప్రజల కొరకు, ప్రజలచేత, ప్రజలే పాలకులుగా ఏర్పడింది మన ప్రజాస్వామ్య రాజ్యాంగం. భారతదేశంలో ఉన్న భిన్నత్వం ప్రపంచంలో ఏ దేశంలో లేదు. భిన్న కులాలు, విభిన్న భాషలు, భిన్న జాతులు భిన్న మతాలు భిన్న సంస్కృతులు వినడం వల్ల ఉండడం వల్ల మన రాజ్యాంగం రాయడానిక 2 సంవత్సరముల 11 నెలల 18 రోజులు పట్టింది. ప్రపంచంలోని దాదాపు 60 ప్రజాస్వామ్య దేశాల రాజ్యాంగాలను పరిశీలన చేసి అతి విలువైన మన రాజ్యాంగాన్ని రాజ్యాంగ రచనా కమిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రూపొందించారు అని అన్నారు.



# ఉప ఎన్నికలలో నివేదితను భారీ మెజార్టీతో గెలిపించాలి

## - 5వ వార్డు ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న నివేదిత





**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:**

కంటోన్మెంట్ ఉప ఎన్నికలలో నివేదిత సాయన్నను మరోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని, కంటోన్మెంట్ నియోజకవర్గ ఇన్ చార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ 5వ వార్డు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని, బోయిన్ పల్లిలోని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రావుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... గత మూడు దశాబ్దాలుగా సాయన్న కు మద్దతుగా ఉన్న మీరు, మరోసారి నివేదితను కూడా గెలిపించాలని కోరారు. అభ్యర్థి నివేదిత మాట్లాడుతూ... దివంగత నేత ఎమ్మెల్యే సాయన్న లాగా మీ అందరికీ అందుబాటులో ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని, తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు అధ్యక్షుడు కిరణ్, ప్రధాన కార్యదర్శి పెంట శ్రీహరి, తెలంగాణ ఉద్యమకారుడు పెద్దల నరసింహా యాదవ్, రవి, యాదగిరి, అశోక్, నవీన్, బాలమ్మ, నర్సమ్మ, సునీత, సంధ్య, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం

## - జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాల సాధన దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ ఆవరణలో నిర్వహించిన డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం నగేష్ తో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం, వివక్ష పై అలుపెరుగని పోరాటం చేసి, అన్ని వర్గాల ప్రజలకు హక్కులు కల్పించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కే దక్కుతుందని అన్నారు. అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అంతకుముందు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమం లో సాంఘిక సంక్షేమ శాఖ అధికారి నుషితా, ఏడీ మల్లికార్జున, జిల్లా క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కె.యన్.యమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# అంబేద్కర్ జయంతి

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) ఏప్రిల్ 14:**

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండల కేంద్రంలో కె.యన్.యమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ ఒక్కటవ, రెండవ యూనిట్ మరియు అంబేద్కర్ యునివర్సిటీ లెర్నింగ్ సపోర్ట్ సెంటర్ ఆధ్వర్యంలో డా,, బి.అర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా,, బి.అర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ మరియు యన్.యస్.యస్ ప్రోగ్రాం ఆఫీసర్ యన్. కోటయ్య మాట్లాడుతూ డా,, బి.ఆర్ అంబేద్కర్ విశ్వమానవుడు, సమ న్యాయ సాధకుడు ప్రపంచ ఆరుగిరి మేధావులలో ఒకడనీ, రాజ్యాంగ ప్రతి ఫలాలను మనకు అందించి అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేసినాడని డా,, బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను మన పాలకులు నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, కౌన్సిలర్స్, పి. ప్రభాకర్ రావు, అహమ్మద్ పాషా, రఫీ, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# పేదల గుడిసెల్లో పొద్దయి పొడిచిన సూర్యుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

■ **ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:**



బానిసము బతుకుల విముక్తి కోసం దేశాలు ఎన్నో తిరిగి శాస్త్రాలు ఎన్నో చదివి మానవత్వపు విలువలు పెంచేలా మతతత్వానికి హద్దులు చెరిపేలా రాజ్యాంగ రచనతో దేశానికే దిక్సూచి అయినా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా నాచారం జాన్సన్ గ్రామర్ స్కూల్ దగ్గర ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్, నాచారం డివిజన్ ప్రెసిడెంట్ మేకల ముత్యంరెడ్డి, నాచారం బీసీ సెల్ ప్రెసిడెంట్ విట్టల్ యాదవ్, వేముల మారయ్య, ఇస్లావత్ ఠాగూర్ నాయక్, శివ నర్సింగ్ హెూమ్ హాస్పటల్ అధినేత డాక్టర్ రమేష్ మరియు కట్ట బుచ్చన్న గౌడ్, అంబేద్కర్ సంఘం నాయకులు దేవులపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## దళిత జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళులు

### - అంబేద్కర్ అందరివాడు: దొమ్మాటి శివకుమార్

**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:**

బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు సమాన అవకాశాల కోసం కృషి చేసిన గొప్ప మేధావి అంబేద్కర్ అని, దళిత జర్నలిస్టు ఫోరం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్ అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ లోని అంబేద్కర్ కూరగాయాల మార్కెట్ యార్డు దగ్గర అంబేద్కర్ విగ్రహానికి దళిత జర్నలిస్టు ఫోరం తరపున అంబేద్కర్ ఘనంగా నివాళులర్పించడం జరిగింది. స్థానిక కమిటీ సభ్యులు, ఎమ్మార్పీఎస్ నాయకులు అజిత్ కళ్యాణ్, ఇటుక శ్రీ కిషన్, దళిత జర్నలిస్టు ఫోరం గ్రేటర్ హైదరాబాద్ గౌరవ అధ్యక్షులు బాబురావు, ప్రధాన కార్యదర్శి మీసాల ఎల్లేష్, కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్, మూర్తి, రాయుడు, తదితరులు హాజరై అంబేద్కర్ కు ఘనగ నివాళులర్పించారు.

## అంబేద్కర్ అందరివాడు: ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత

### - అంబేద్కర్ హాట్స్‌లో ఘనంగా 133వ జయంతి వేడుకలు

**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:**

ప్రజా చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కంటోన్మెంట్ నియోజకవర్గ మూడో వార్డు అంబేద్కర్ హాట్స్ లో జరిగిన జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేషన్ చైర్మన్ మన్నె క్రిషాంక్, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత, తెలంగాణ దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దోమ్మాటి శివకుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి.ఎన్ శ్రీనివాస్, బోర్డు మాజీ సభ్యులు అనిత ప్రభాకర్ లు హాజరై అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల నిర్మూలన కోసం, బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కులు కల్పించడం కోసం ఆ మహానుభావుడు ఎంతో కృషి చేశారని, ఆయన ప్రతి ఒక్కరం ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా చైతన్య యూత్ అసోసియేషన్ సభ్యులు వెంకట్ రాములు, సందీప్, మధు, రంగస్వామి, వెంకట్, గురువయ్య, అనిత, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్యేను కలిసిన ఘనపురం గ్రామస్తులు

**అచ్చంపేట (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ ఏప్రిల్ 14:**



అచ్చంపేట నియోజకవర్గం లోని గణపురం గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు అచ్చంపేట శాసనసభ్యులు డా. చిక్కుడు వంశీకృష్ణ ను మర్యాదపూర్వకంగా కలిసి గ్రామంలో చేయవలసిన అభివృద్ధి పనుల గురించి అనగా గణపురం గ్రామము నుండి పదరా మండలంలోని చెన్నంపల్లి వరకు రోడ్డు వేయించాలని అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి యాదవుల కులదైవమైన పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని అదేవిధంగా గ్రామంలో ఉన్న ప్రమాదము పరంగా ఉన్న 11 కేవీ విద్యుత్ వైర్లను ఊర్లో నుండి ఎందుకు ముందు ఉన్న పాత కలెక్షన్లు ఇచ్చే విధంగా చూడాలని కోరడం తో పాటు వినతి పత్రం ఇవ్వడం జరిగినది . ఈ విశాలపై ఎమ్మెల్యే డాక్టర్ చెక్కుడు వంశీకృష్ణ స్థానికులంగా స్పందించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎం రామనాథం, కన్నె ఆంజనేయులు, కాశయ్య, నాగిళ్ల రాములు, తిరుపతయ్య, రమేష్, చిర్ర వీరయ్య పాల్గొనడం జరిగినది

## భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి

### - సందర్భంగా ఆయన ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) ఏప్రిల్ 14:**

బడుగు బలహీన వర్గాల జీవితాలల్లో వెలుగులు నింపిన దేవుడు, ఆశాజ్యోతి, మనందరికి దశ దిశ నిర్దేశం దారి చూపిన మహానుభావుడు, నవభారత స్వాప్నికుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రపంచ మేధావి, న్యాయవాది, సంఘ సంస్కర్త, భారతరత్న, అద్భుతమైన రచయిత, తిరుగులేని ఉద్యమకారుడు భారతరాజ్యంగా నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 133వ జయంతిని బి.సి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బి.సి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలో రాజీవ్ చౌరస్తా ప్రక్కన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించటం జరిగింది. ఈ సందర్భంగా అణగారిన వర్గాల వారు అభివృద్ధి చెందాలని వారికీ రాజ్యాంగ పరంగా హక్కులు కల్పించిన మహెూన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భారతదేశంలో నిరుపేదలుగా ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాల కొరకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడు, భారతదేశంలోని సర్వమానవ సమానత్వం కొరకు, వివక్ష లేని సమాజం కొరకు కృషి చేసిన మహెూన్నత వ్యక్తి, అన్నారు. భారతరాజ్యాంగం ద్వారా సమానత్వం, స్వేచ్ఛ నెలకొల్పినటువంటి ఘనుడు అన్నారు, ముఖ్యంగా యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకోని ఆయన అడుగు జాడలాల్లో నడవాలి అని కోరారు, ఎంత ఎక్కువ కాలం బతికామన్నది కాదు -ఎంత గొప్పగా బతికామన్నదే ముఖ్యం, నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు, జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావ్, ఇప్పటికైనా బడుగు బలహీన అణగారిన వర్గాలందరు బహుజన రాజ్యధికారం సాధించుకోవాలన్నారు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆయన ఆశయ సాధన కొరకు అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలి, ఈ కార్యక్రమంలో బి.సి యువజన సంఘం నాయకులు, దోనేటి అశోక్ కుమార్, బంటు సైదులు, నక్క నాగరాజు, దోనేటి శేఖర్, దోనేటి అశోక్ ముదిరాజ్, బంటు లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, బంటు యాదగిరి, అశ్విన్, దాసరి వంశీ, బొమ్మకంటి తేజ, ప్రవీణ్ కుమార్, నగేష్, రామకృష్ణ, యాదగిరి, వెంకటేష్, రంజాన్, నర్సయ్య, ఎల్లయ్య, చారు, జానీ, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.